క్లుప్తంగా

శ్రీవారి సేవలో...



శ్రీవారి ఆలయ అనివేటి మండపంలో గోవింద దీక్షాదారులు

ద్వారకాతిరుమల: శ్రీవారి క్షేత్రాన్ని పలువురు గోవింద దీక్షాదారులు సోమవారం సందర్శించారు. శ్రీకాకుళంకు చెందిన వీరంతా ముందుగా స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయం, క్షేత్ర దేవత కుంకుళ్లమ్మ అమ్మవారి ఆలయాలను సందర్శించారు.

కేన్సర్ బాధితునికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న నగర పంచాయతీ కమిషనర్ ఎన్.రాంబాబు

చింతలపూడి : కొంతకాలంగా గొంతు కేన్సర్‌తో బాధపడుతున్న చింతలపూడి నగర పంచాయతీ గణేష్ కాలనీకి చెందిన షేక్ బుజ్జీ సాహెబ్‌కు సోమవారం అజీమ్ ఛారిటీ ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. నగర పంచాయతీ కమిషనర్ ఎన్.రాంబాబు చేతుల మీదుగా బాధితునికి ఆర్థిక సహాయం అందించారు. ఛారిటీ వ్యవస్థాపకులు ఎస్కే ఆజాద్‌ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. కార్యక్రమంలో జామియ మస్జిద్ అధ్యక్షుడు ఎస్‌డీ బాబు, జమాతె ఇస్లామీహింద్ పట్టణ అధక్షుడు ఎండీ అక్బర్ ఆలి, సయ్యద్ ఖాజా మొయినుద్దీన్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

రోటరీ షటిల్ కోర్ట్ ప్రారంభం



షటిల్ కోర్టును ప్రారంభిస్తున్న రోటరీ అధ్యక్షుడు దాకారపు కృష్ణ

జంగారెడ్డిగూడెం : ఆరోగ్యంలోనే ఆనందం ఉందని, రోజులో కనీసం ఒక గంట సమయం వ్యాయామం కోసం ప్రతి ఒక్కరూ కేటాయించాలని రోటరీ అధ్యక్షుడు దాకారపు కృష్ణ తెలిపారు. పట్టణంలోని కాలేజ్ రోడ్‌లోని శ్రీమద్ది ఆంజనేయ మాక్స్ సమీపంలో తన వ్యక్తిగత స్థలంలో రెండు లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన షటిల్ కోర్ట్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. రోటరీ కార్యదర్శి ఉడా రాంగోపాల్ (గోపీ) నిర్వహణలో రోటరీ జంగారెడ్డిగూడెం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కేఎల్ఎన్ ధనకుమార్, రాఘవరాజు ఆదివిష్ణు, చార్టర్ సభ్యులు పాల్గొన్నారు. అలాగే ప్రాంగణంలో నాలుగు సిమెంట్ సోఫాలను దాకారపు కృష్ణ, పడాల సూర్యనారాయణరెడ్డి (ఎస్ఆర్ఎంటీ) అందజేశారు.

బాధితులకు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేసిన నాయకులు

కామవరపుకోట : ఇటీవల అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన స్థానిక వై.కాలనీకి చెందిన కొప్పిశెట్టి సత్యవతి కుటుంబానికి సోమవారం వైఎస్సార్ సీపీ నాయకులు, చింతలపూడి మాజీ ఏఎంసీ చైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాస్ రూ. 20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కరిపోతు అనూష, సొసైటీ చైర్మన్ సాయినా కనకరాజు, కో–ఆప్షన్ సభ్యులు ఎస్కె కరిముల్లా, ఒంటిద్దు ఏసు వరప్రసాద్, కాకి సురేష్ కుమార్, జెర్రిపోతుల నాని, వీరమళ్ళ మధు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితుల సమస్యలపై ధర్నా

ఏలూరు (టూటౌన్): పోలవరం 41.15 కాంటూరులో చేర్చిన 10 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, సర్వేలు చేసి తక్షణమే పరిహారం ఇవ్వాలని ఉభయగోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి, ప్రాజెక్టు నిర్వాసితుల సంఘం రాష్ట్ర నాయకులు ఎ.రవి ప్రభుత్వాన్ని కోరారు. నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా చేశారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జేసీకి అందజేశారు. సీపీఎం, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి.కిషోర్, కె.శ్రీనివాస్, పి.రామకృష్ణ తమ సంఘీభావం తెలిపారు. నిర్వాసితుల సంఘం నాయకులు ఎర్రం శెట్టి నాగేందర్‌రావు, యర్రం సాయి కిరణ్, మేడిపల్లి బాబు, మాధవరం సర్పంచ్ చిన్నాయన, నిర్వాసితులు కోట మోహన్ రావు, బిట్ల రోశమ్మ, సారంగి లక్ష్మి, కొండమ్మ, కోంద్రు వెంకట్రావు,సయ్యద్ పెద్ద మదర్, కొండ్రు ప్రసాద్, ఊరికే ముత్తయ్య పాల్గొన్నారు.

ఉత్సాహంగా జగనన్నే మా భవిష్యత్

కొయ్యలగూడెం : బృహత్తర సంక్షేమ పథకాలతో ఎప్పటికీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డినే అఖిలాంధ్ర ప్రజానీకం కోరుకుంటుందని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. సోమవారం ఎంపీటీసీ మండపాటి కుమారి ఆధ్వర్యంలో అచ్యుతాపురం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ 46 నెలల వైఎస్సార్‌సీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల అంశాలను తెలుసుకొని ప్రజలకు మరింత దగ్గర కావడమే పార్టీ ముఖ్య ఉద్దేశంగా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని అధిష్టానం రూపొందించింది అన్నారు. 175 స్థానాల గెలుపే లక్ష్యంగా పార్టీ కృషి చేస్తోందని, ప్రజలకు వద్దకు వెళ్లి ఓటు అడిగే హక్కు ఒక్క వైఎస్సార్ సీపీకే ఉందని బాలరాజు పేర్కొన్నారు. జవసత్వాలు పోయిన టీడీపీని గద్దెనెక్కించడానికి దత్తుడు పార్టీ వెంపర్లాడుతుంటే ఏనాడో విలువలు కోల్పోయిన వామపక్షాలు వయవంచుకుడు బాబుకు వంత పాడుతున్నాయన్నారు. ప్రచార కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే బాలరాజు తన ఇంటికి రాగానే గ్రామ సర్పంచ్ మద్దిపాటి నాగమణి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. తాను కాంగ్రెస్ పార్టీ అయినప్పటికీ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలకు అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. జగనన్న స్టిక్కర్ ని సర్పంచ్ తన స్వగృహానికి అతికించుకొని అభిమానం చాటారు. ఎంపీపీ గంజిమాల రామారావు, జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు, సచివాలయాల మండల కన్వీనర్ నూకల రాము, రాష్ట్ర హిస్టరీ అకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్ చిక్కాల మంగతాయారు, గుండుమోలు మూర్తిరాజు, చిన్నం ప్రేమకుమార్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సీహెచ్ దుర్గాప్రసాద్, మండపాటి తాతారావు, తొంటా వాసు, ముమ్మడి రాంబాబు, గుడుచుట్ల సత్యన్నారాయణ, సింగంశెట్టి రాంబాబు, అచుత్య గోపి, తదితరులు పాల్గొన్నారు.

టిక్కినవారిగూడెంలో...

జంగారెడ్డిగూడెం రూరల్ : మండలంలోని టిక్కిన వారిగూడెంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ యూత్ నాయకులు, మద్ది దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు మల్నీడి బాబి గ్రామంలో ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పరిపాలన చేస్తోందని బాబి అన్నారు. గృహసారధులు, సచివాలయాల కన్వీనర్లు పాల్గొన్నారు.

కొత్తపట్టిసీమలో...



అచ్యుతాపురంలో స్టిక్కర్‌ని అతికిస్తున్న సర్పంచ్ నాగమణి, బాలరాజు



కొత్తపట్టిసీమలో కరపత్రం అందిస్తున్న సర్పంచ్ విజయదుర్గ, ఎంపీటీసీలు



పుప్పాలవారిగూడెంలో ప్రజాభిప్రాయం నమోదు చేస్తున్న దృశ్యం

పోలవరం రూరల్ : పోలవరం మండలం కొత్త పట్టిసీమ గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సర్పంచ్ మైగాపుల విజయదుర్గ, ఎంపీటీసీ వలవల వరలక్ష్మి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. ఇళ్లకు స్టిక్కర్లు అందించి, కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మైగాపుల దుర్గాప్రసాద్, వలవల బాలాజీ, ఉపసర్పంచ్ రంభ శ్రీనివాస్, గూడపాటి పుల్లారావు, కన్వీనర్‌లు, గృహసారధులు, వలంటీర్లు పాల్గొన్నారు.

లింగపాలెం మండలంలో...

లింగపాలెం : సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి అధికారం చేపట్టిన అనంతరం వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలోని ప్రతి హామీని అమలు చేస్తూ విశ్వసనీయతకు నిదర్శనంగా నిలిచారని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, మాజీ సొసైటీ చైర్మన్ ఏపూరి సూరిబాబు పేర్కొన్నారు. కె గోకవరం, అయ్యపరాజుగూడెం, ముడిచెర్ల, కొత్తపల్లి తదితర గ్రామంలో సోమవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ నాయకులు రావికొండయ్య, చీదరాలు ప్రసాద్, ముత్యాల రాధకృష్ణ, వలంటీర్లు, గృహసారధులు, కన్వీనర్లు కలసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. గృహ యజమానుల అనుమతితో ఇంటికి సీఎం వైఎస్ జగన్ స్టిక్కర్‌ను అతికించారు.

ప్రజారంజక పాలన జగన్‌కే సాధ్యం

టి.నరసాపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన అందిస్తున్నారని మాజీ ఎంపీపీ, వైఎస్సార్ సీపీ నాయకులు కొత్త ప్రకాష్ బాబు అన్నారు. బొర్రంపాలెంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరించి గోడలకు స్టిక్కర్‌లను అంటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పడాల సత్యనారాయణ, తోట గంగాధరరావు, పల్లా రమేష్, మునేశ్వరరావు, సత్యనారాయణ, సర్వేశ్వరరావు, గృహసారధులు, సచివాలయ కన్వీనర్‌లు, వలంటీర్లు పాల్గొన్నారు.

సంక్షేమానికి చిరునామా జగనన్న

జంగారెడ్డిగూడెం : సంక్షేమానికి చిరునామా జగనన్న అని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. నాలుగో రోజు జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం తొమ్మిదో సచివాలయం పరిధిలో 25వ వార్డు ఏరియాలో కన్వీనర్ బత్తిని ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన లక్ష్మి మాట్లాడుతూ గత ప్రభుత్వంతో పోలిస్తే ఈ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముప్పాని రమణ, షేక్ సుభాని, గెద్దాడ రాజు, గుబ్బల అబ్బాస్, విప్పర సాయి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని పార్టీ పట్టణ అధ్యక్షుడు, 13వ వార్డు కౌన్సిలర్ పీపీఎన్ చంద్రరావు అన్నారు. పట్టణంలోని ఐదవ సచివాలయం పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు గూడపాటి రాధాకృష్ణ, ఆర్.శ్రీను, సీహెచ్ రాంబాబు, నాగబాబు, మహాత్మా, బిక్కు, ఆశీర్వాదం, ఎం.సత్యనారాయణ, రవి, వర ప్రసాద్, మనీషా, శ్రావణి, శ్యామల, ఉషారాణి, సాయి, రెహ్మాన్, కీర్తి, జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు. మున్సిపాలిటీలోని రెండవ సచివాలయం 3వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో కౌన్సిలర్ మేక రమాదేవి, కన్వీనర్ పెసరగంటి త్రిమూర్తులు, గృహ సారధులు పన్నాస పరుశురామయ్య మాస్టర్, తల్లాడ జ్యోతి, మేకా సుబ్రహ్మణ్యం, తల్లాడ హరి, వలంటీర్‌లు పాల్గొన్నారు.

చింతలపూడి : మండలంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తోందని మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండలంలోని వెంకటాద్రిగూడెం, వెంకటాపురం గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఏగ్రామానికి వెళ్లినా ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోందని శ్రీనివాసరావు తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గృహాలకు ముఖ్యమంత్రి స్టిక్కర్లు అంటించమని కోరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో వెంరటాపురం సర్పంచ్ సాయి కుమారి, మాజీ జెడ్పీటీసీ సీహెచ్ ఖాదర్‌బాబు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



దొరమామిడిలో కరపత్రాన్ని అందిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



స్వర్ణవారిగూడెంలో జగనన్న స్టిక్కర్‌లు అంటిస్తున్న పార్టీ నాయకులు

ఏజెన్సీలో కోలాహలంగా..

బుట్టాయగూడెం : ఏజెన్సీప్రాంతంలో ఉత్సాహంగా మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం సాగుతోంది. గత మూడు రోజులుగా సచివాలయ పరిధిలోని గ్రామాల్లో సచివాలయ కన్వీనర్‌లు, గృహసారధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఇంటింటికీ తిరిగి ప్రజాభిప్రాయం తెలుసుకుంటూ ప్రస్తుత ప్రభుత్వం చేసిన మంచిని, గత పాలకుల నిర్లక్ష్య వైఖరిని ప్రజలకు వివరిస్తూ సర్వే చేస్తున్నారు. మండలంలోని దొరమామిడిలో జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, పార్టీ సీనియర్ నాయకులు ఆరేటి సత్యనారాయణ, ఎంపీపీ కారం శాంతి, సర్పంచ్ తెల్లం రాముడు, మండల సచివాలయాల కన్వీనర్ తెల్లం సింహాచలం, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.కొమ్ముగూడెం సచివాలయ పరిధిలో జరిగిన కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేపాకుల చంద్రం, నాయకులు కలగర నాని, మురళి, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు. ఎస్ఆర్‌పాలెంలో వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, సర్పంచ్ పాడియం లక్ష్మి, ఏఎంసీ డైరెక్టర్ మొడియం లక్ష్మణరావు, సచివాలయ కన్వీనర్ మద్దిపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

జీలుగుమిల్లిలో....

జీలుగుమిల్లి మండలంలో స్వర్ణవారిగూడెం సచివాలయ పరిధిలో జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గూడవల్లి శ్రీనివాసరావు, నాయకులు చందా ప్రసాద్, చిట్టిబొమ్మ శ్రీనివాసరావు, చిట్టిబొమ్మ శివ, సచివాలయ మండల కన్వీనర్ వనమా రామకృష్ణ, సచివాలయ కన్వీనర్, గృహసారధులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు.



బొర్రంపాలెంలో జగనన్న డోర్‌స్టిక్కర్‌ను అంటిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు



జంగారెడ్డిగూడెం 25వ వార్డులో పథకాల లబ్ధిపై అడిగి తెలుసుకుంటున్న చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, పార్టీ నాయకులు



జంగారెడ్డిగూడెం 13వ వార్డులో కరపత్రాన్ని అందిస్తున్న వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు పీపీఎన్ చంద్రరావు, నాయకులు



వెంకటాద్రిగూడెంలో కిట్లు అందజేస్తున్న మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, పార్టీ నేతలు

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

టి.నరసాపురం : అప్పలరాజుగూడెం ఏపీ గురుకుల బాలుర పాఠశాలలో 5వ తరగతిలో చేరేందుకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీఎస్ స్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరానికి గాను ఈ నెల 24వ తేదీ లోగా దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా పంపించాలన్నారు. అభ్యర్థులు 2021–23 విద్యా సంవత్సరాలలో వరుసగా 3, 4 తరగతులు చదివి ఉండాలని, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో గ్రామీణ ప్రాంత ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, అనాథ, పీహెచ్‌సీ, సైనిక ఉద్యోగుల పిల్లలు అర్హులన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు పట్టణ ప్రాంతవాసులు కూడా అర్హులే అని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష మే 20వ తేదీన తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో నిర్వహిస్తారన్నారు. 6వ తరగతిలో గల ఖాళీలను కూడా ప్రవేశపరీక్ష ద్వారానే ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి ఏపీఆర్ఎస్ డాట్ ఏపీసీఎఫ్ఎస్ఎస్ డాట్ ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగు



అన్నపనేనివారిగూడెంలో సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే ఎలీజా

లింగపాలెం : అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలను అమలు చేసి, పేదల జీవితాల్లో వెలుగులు నింపారని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. లింగపాలెం మండలం అన్నపనేనివారిగూడెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం ఉత్సాహంగా సాగింది. ఎమ్మెల్యే ఎలీజా, సర్పంచ్ దొడ్డిగర్ల రవీంద్ర పార్టీనాయకులతో కలసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఏమైనా సమస్యలు ఉన్నాయా, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా , ప్రభుత్వ పథకాలకు ఇంకా ఎవరైనా అర్హులు ఉన్నారా, అన్న విషయాలను నేరుగా ప్రజలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన లబ్ధిని వివరించారు. స్థానికులు పలుసమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఒకే ఒక్క చాన్స్ ఇవ్వండంటూ టీడీపీ నాయకులు మీవద్దకొస్తే నమొద్దన్నారు. ప్రజల కష్టాల్ని అర్థం చేసుకునే చిప్ చంద్రబాబుకు లేదని విమర్శించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి మరోసారి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత ముసునూరి వెంకటేశ్వరరావు, మండల సచివాలయాల కన్వీనర్ అన్నపనేని శాంతరావు, ధర్మాజీగూడెం సొసైటీ చైర్‌పర్సన్ ఉప్పలపాటి వరప్రసాద్, మార్కెట్ యార్డు డైరెక్టర్ కుప్పాల రామకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తాడేపల్లి శాంతరావు, కట్టుబోయిన రమేష్, తొంమంద్రు మోహనరావు, సీహెచ్ శివాజీ, మందలపు నరశింహరావు, కర్లపూడి ఆనంద్, కె.రఘు, నూతలపాటిశ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ

టి.నరసాపురం : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే తెల్లం బాలరాజు వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో పాల్గొని డ్వాక్రా మహిళలకు ఆసరా చెక్కులను పంపిణీ చేస్తారని ఆ పార్టీ మండల కన్వీనర్ శ్రీనురాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మండలంలో జగనన్న మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమాలకు డ్వాక్రా మహిళలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు, గృహసారధులు, సచివాలయ కన్వీనర్‌లు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించండి

చింతలపూడి : మండలంలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్పందన కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కే కాలేష, దొంతా కృష్ణ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు సంచులు, ముఠా కూలీలను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తాడిగడప మాణిక్యాలరావు, తక్కెళ్ళపాటి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

కార్మిక వర్గ పోరాటాలు ఉధృతం చేస్తాం



మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ

జంగారెడ్డిగూడెం : కార్మిక వర్గ పోరాటాలు ఉధృతం చేయడానికి ఇఫ్టూ కృషి చేస్తోందని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ అన్నారు. ఇఫ్టూ మహాసభల గోడ పత్రికను సోమవారం పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేవీ రమణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు గత నాలుగున్నరేళ్లుగా సంక్షేమ పథకాలు నిలుపుదల చేశారని, ఇది చాలా దుర్మార్గమైన చర్య అని రమణ అన్నారు. అదేవిధంగా ఉద్యోగ, కార్మికులకు ఉన్నటువంటి చట్టబద్ధ హక్కులను ఒకొక్కటి తొలగించి వేస్తున్నారని విమర్శించారు. అనేక సంవత్సరాలుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 లేబర్ చట్టాలను ఎత్తివేసారని, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చారని, ఇది ముమ్మాటికీ దేశంలో మెజార్టీ కార్మిక వర్గంగా ఉన్న ప్రజలకు తీవ్ర అన్యాయం చేయడమేనని విమర్శించారు. ఇటువంటి విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గానికి నూతన వరవడితో కొత్త పోరాటానికి పిలుపునివ్వడానికి ఆల్ ఇండియా మహాసభలు ఈనెల 16, 17, 18 తేదీలలో తిరుపతిలో జరుగుతున్నాయని, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కార్మిక వర్గానికి నాయకత్వం వహిస్తున్న 600 మంది ప్రతినిధులు ఈ మహాసభలలో పాల్గొంటారన్నారు. 16న జరిగే భారీ ప్రదర్శన, బహిరంగ సభలకు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తూరి గంగరాజు, దోసూరి వీరయ్య, మద్దిపాటి బంగారయ్య, మద్దిపాటి లక్ష్మయ్య, ముప్పిడి శంకర్, కంకిపాటి అంజి, మారలపూడి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

30లోగా ఇంటి పన్నులు చెల్లిస్తే రాయితీ

జంగారెడ్డిగూడెం : మున్సిపల్ రెవెన్యూ విభాగానికి సంబంధించి 2023–24 ఆర్థిక సంవత్సరానికి గాను ఇంటి పన్ను, కుళాయి పన్నులు చెల్లించే వారికి 5 శాతం రాయితీ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని మున్సిపల్ కమిషనర్ పి.భవానీ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30వ తేదీలోగా ఆయా ఇంటి పన్నులు, కుళాయి పన్నులను మీసేవా, పురపాలక సంఘ కార్యాలయ కౌంటర్, సచివాలయం, ఏపీ ఆన్‌లైన్, పురసేవ యాప్ ద్వారా చెల్లించి రాయితీ పొందాలన్నారు.

చెట్టును ఢీకొట్టిన బైక్.. ముగ్గురికి తీవ్ర గాయాలు

ద్వారకాతిరుమల: ఒక ద్విచక్ర వాహనం చెట్టును ఢీకొన్న ఘటనలో ముగ్గురు తీవ్ర గాయాలు పాలయ్యారు. ఈ ఘటన మండలంలోని తిమ్మాపురంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం . జంగారెడ్డిగూడెంకు చెందిన ముప్పిడి సుజాత, ముప్పిడి రోజారాణి, ముప్పిడి సుబ్బారావు బైక్‌పై మండలంలోని ఎం.నాగులపల్లి పంచాయతీ మత్తేవారిగూడెంకు వెళుతున్నారు. ఈ క్రమంలో ఘటనా స్థలం వద్దకు వచ్చేసరికి బైక్ ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురూ తీవ్ర గాయాలు పాలయ్యారు. స్థానికులు హుటాహుటీన క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో భీమడోలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలి



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న కామవరపుకోట గ్రామస్తులు

కామవరపుకోట : గ్రామాన్ని ఆనుకుని సంత మార్కెట్ వద్ద ఉన్న మండల పరిషత్ పాఠశాల సమీపంలో వేప గింజల ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలంటూ ఆ ప్రాంత వాసులు స్పందన కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఫ్యాక్టరీ నిర్మాణం జరిగినట్లయితే చిన్నపిల్లలు తిరిగే పాఠశాలకు సమీపంలో అధిక లోడులతో కలిగిన వాహనాలు రావడం, దుర్వాసన వెదజల్లటం, వర్షాకాలంలో దోమలు పెరగటం, ఫ్యాక్టరీ యంత్రాల ధ్వని పెరగటం వంటి ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నారు. ఇప్పటికే ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టారని, నిర్మాణాన్ని ఆపే విధంగా ఆ ప్రాంతవాసులు, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని స్థల యజమానిపై చర్య తీసుకుని ఫ్యాక్టరీ నిలుపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కడిపి గోపాలకృష్ణ, గుద్దేటి నాగరాజు, చుంచుల గంగరాజు, కొందూరు రాజా, నన్నా అచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.